APTEL 2009/31957



రైతు పొలంలో నోట్ల కట్టలు..? 2లో

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



గల్లంతైన వారి రక్షణకు చర్యలు 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 26-02-2025 | సంపుటి : 15 | సంచిక : 217 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష


# తెలంగాణలో అగ్రికల్చర్ ఎమర్జెన్సీ!

## రాష్ట్రంలో వ్యవసాయ అత్యయిక పరిస్థితి ప్రకటించాలి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్
- 48 గంటల్లో ఏడుగురు రైతుల ఆత్మహత్యపై ఆవేదన
- రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆగ్రహం
- కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు చింతిస్తున్నారని వెల్లడి
- మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా

**హైదరాబాద్- నీలగిరివార్త :**
గడచిన 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు.ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్నారని, రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, గాల్లో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 35 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి.. తాజాగా 36వ సారి వెళ్లి చేసేదేమిటని ప్రశ్నించారు. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష పార్టీలో.. హస్తం

మిగతా 2వ పేజీలో...



### బీఆర్ఎస్‌పై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- ఎన్ని కుయుక్తులు పన్నినా జనం గుండెల్లో బీఆర్ఎస్ పదిలం
- హామీల పేరుతో గద్దెనెక్కి మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువన్న మాజీ మంత్రి కేటీఆర్

2లో

# పట్టభద్రుల పట్టమెవరికో?

- అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ, రిఫరెండంగా తీసుకున్న కాంగ్రెస్
- ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్
- మొన్నటివరకు విందులు ఇవ్వటంతో నెట్టుకొచ్చిన అభ్యర్థులు
- ఎమ్మెల్యే ఎన్నికలను తలపించే విధంగా డబ్బు పంపిణీకి ఏర్పాట్లు
- గత రెండురోజులుగా కీలకమైన వ్యక్తులతో సమావేశాలు
- భారీఎత్తున డబ్బు పంచేందుకు సిద్ధమైనఅభ్యర్థుల అనుచరులు




**బ్యూరోచీఫ్, నీలగిరివార్త :**
వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను బరిలో ఉన్న అధికార కాంగ్రెస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గ్రాడ్యుయేట్ నియోజవకర్గంలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో2,18,060మంది పు-రుషులు 1,23,250 మంది మహిళలు, ఇతరులు ముగ్గురు ఉన్నారు. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉంది. ఈ స్థానం గెలుచుకోవాలని కాంగ్రెస్, బీజేపీ శాయశక్తుల కృషి చేస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పాల్గొన్నారు అలాగే బీజేపీ అభ్యర్థి తరుపున కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ విస్తృతంగా ప్రచారం చేశారు.నేడు మంగళవారం సాయంత్రంతో ప్రచారానికి తెరపడిన నేపథ్యం. వరంగల్- ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల,ఉ పాధ్యాయ ఎమ్మెల్సీల కు ఈ నెల27న పోలింగ్ జరగనుంది. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో 19 మంది అభ్యర్థులు, కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ స్థానానికి 56 మంది, టీచర్ స్థానానికి 15 అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజక వర్గంలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,18,060 మంది పురుషులు, 1,23,250 మంది మహిళలు,

మిగతా 2వ పేజీలో...



## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ పాలనలో గడ్డుకాలమే!

- ఎండాకాలం రాకముందే రాష్ట్రంలో నీటికష్టాలు
- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవని.. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదర గొట్టుకోవడం సిగ్గుచేటు. బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...

# మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా అని మంత్రి సీతక్క ప్రశ్న
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేడని ధ్వజం

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు

మిగతా 2వ పేజీలో...



# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సులో సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర,

మిగతా 2వ పేజీలో...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ వాయిదా

మార్చి 4న విచారించనున్న సుప్రీంకోర్టు



2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా


- ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా
- సిఎం రేవంత్‌కు ఎంపి రఘునందన్ రావు సవాల్

2లో



## సొంత పార్టీపైనే చిన్నారెడ్డి చిందులు!

- రేవంత్ టార్గెట్‌గా కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడి వ్యాఖ్యలు
- చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియో ఎక్స్ వేదికగా హరీశ్‌రావు బహిర్గతం
- కాంగ్రెస్‌లో వర్గపోరుకు నిదర్శనమని మాజీ మంత్రి ఎద్దేవా!



2లో

# హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

- గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు
- 24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు
- సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. సన-




త్‌నగర్‌లోని ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల

మిగతా 2వ పేజీలో...

# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం
- త్వరలోనే డిఎస్సీ కూడా నిర్వహిస్తాం
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సిఎం చంద్రబాబు

**అమరావతి- నీలగిరివార్త :**
ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశా-రు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేసా-



_మన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం

మిగతా 2వ పేజీలో...

# నమ్మి ఓట్లేస్తే రైతులకు రేవంత్‌రెడ్డి చుక్కలు

- సమస్యలు పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్
- రైతుల సమస్యలు పరిష్కరించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు రేవంత్‌రెడ్డి చుక్కలు చూపిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ప్రజలు, రైతుల కష్టాలు పట్టించుకునే స్థితిలో అటు బీజేపీగానీ, ఇటు కాంగ్రెస్ గానీ లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను దయాకర్‌రావుతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మిర్చి రైతులతో

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా



**సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చి చెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.

## పిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ వాయిదా

**మార్చి 4న విచారించనున్న సుప్రీంకోర్టు**

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల కేసులో సుప్రీం కోర్టు కీలక ప్రకటన చేసింది. నేడు 11:30 గంటలకు సుప్రీం కోర్టులో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల కేసులో సుప్రీం కోర్టు కీలక ప్రకటన చేసింది. గత విచారణలో ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోడానికి ఎంత సమయం కావాలో స్పష్టంగా చెప్పాలనిస్పీకర్ తరఫు న్యాయవాది ని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. దీంతో నేడు తీర్పు వచ్చే అవకాశం ఉందని సర్వత్రా ఆసక్తి నెలకొంది. కానీ చివరకు కేసు వాయిదా పడింది. దీంతో మార్చి 4వ తేదీన సుప్రీంకోర్టు లో ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు విచారణ జరగనుంది.

## రైతు పొలంలో నోట్ల కట్టలు..?

**నల్లగొండ- నీలగిరివార్త :**
రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి–అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

## సొంత పార్టీపైనే చిన్నారెడ్డి చిందులు!

- **రేవంత్ టార్గెట్‌గా కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడి వ్యాఖ్యలు**
- **చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియో ఎక్స్ వేదికగా హరీశ్‌రావు బహిర్గతం**
- **కాంగ్రెస్‌లో వర్గపోరుకు నిదర్శనమని మాజీ మంత్రి ఎద్దేవా!**



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వేరే ప్రతిపక్షం అక్కర్లేదు. ఆ పార్టీ నేతలే విమర్శిస్తు న్నారు. సీనియర్లు అలుగుతారు. బహిరంగ ఆరోపణలు చేస్తారు. ఈస్థాయిలో వేరే పార్టీనేతలు కూడా చేయబోరు. అందుకే కాంగ్రెస్ నిత్యం కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందనే ఆరోపణలు వినిపిస్తుంటా యి. తాజాగా సీనియర్ నేత, కాంగ్రెస్ క్రమ శిక్షణాసంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి వనపర్తిలో మాట్లడుతూ చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపు తున్నాయి. ఏకంగా క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే క్రమశిక్షణ తప్పారని కొందరంటే, ఉన్నది ఉన్నట్లు ధైర్యంగా మాట్లా డారని మరి కొందరంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీచేస్తోందని సొంతపార్టీఏర్పాటు చేసిన ప్రభుత్వంపైనే తీవ్ర ఆవేదనతో మండిపడ్డారు చిన్నారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్న విధానం అద్దం పడుతోందని ఆరోపించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో 90లక్షల రూపాయలు ఖర్చు పెట్టించారన్నారు. ఓట్లు కొను గోలుచేసే క్రమంలో ఎంపీటీసీలకు, జెడ్పీటీసీ లకు ఒక్కొక్కరికి 5 నుంచి 10లక్షలు జీవన్ రెడ్డితో ఇప్పించి నిండా ముంచేశారని కామెంట్స్ చేశారు. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ కు ఆయు ధంగా మారాయి. ఇదే అంశంపై మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఎక్స్ వేదికగా చిన్నారెడ్డి వీడియోను పోస్ట్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేశారు.

## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతా మన్నారు.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

మొదటిపేజీ తరువాయి..

కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారన్నారు.

# బీఆర్ఎస్‌పై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- **ఎన్ని కుయుక్తులు పన్నినా జనం గుండెల్లో బీఆర్ఎస్ పదిలం**
- **హామీల పేరుతో గద్దెనెక్కి మాటమార్చిన రేవంత్**
- **కాంగ్రెస్ అంటేనే కరువన్న మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా? కాంగ్రెస్ తెచ్చిన కరువా? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిందని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- **ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**నల్లగొండ- నీలగిరివార్త :**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్లను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా

- **ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా**
- **సిఎం రేవంత్‌రు ఎంపి రఘునందన్ రావు సవాల్**



**సిద్దిపేట- నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాల నకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావే శం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లిం లను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మం త్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదో డుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిం దని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టప డితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగుల కు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

## ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ–4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.

## పట్టభద్రుల పట్టమెవరికో?

మొదటిపేజీ తరువాయి..

ఇతరులు ముగ్గురు ఉన్నారు. అదేవిధంగా కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొత్తం 25,921 మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 14,940 మంది పురుషులు, 9965 మంది మహిళలు ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు యూనియన్ల ఆధారంగా అభ్యర్థులు గెలిచే అవకాశం ఉంటుంది. అయితే గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీస్థానంకోసమే పోటాపోటీ జరుగుతుంది. ప్రధానంగా ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నువ్వా? నేనా? అన్నట్టుగా జరుగుతుంది. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి 56 మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి నరేందర్ రెడ్డి, బీజేపీనుంచి అంజిరెడ్డి పోటీలో ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రసన్నహరికృష్ణగట్టిపోటీ ఇస్తున్నారు బీసీ వాదంతో ముందుకు వెళ్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రచారంలోనూ, పట్టభద్రులనునేరుగాకలవడంలోనూ ప్రధానపార్టీల అభ్యర్థులకు దీటుగా ఉన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గ ఓట్లను ఆశిస్తూ కస్పా శంకరరావు పోటీలోఉన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గా విద్యావేత్తగా తనను గెలిపిస్తే నిరుద్యోగులసమస్యపట్ల చట్టసభలో పోరాటం చేయగలనని హామీ ఇస్తున్నారు. తమకున్న మీడియా ఛానెల్ ద్వారా ఇండిపెండెంటు అభ్యర్థులనందరినీ ఒకే వేదికగా సమావేశపర్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి నరేందర్ రెడ్డి స్థానిక పార్టీ నేతల సహకారంతో ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. పార్టీ శ్రేణులపై భరోసాతో ఉన్నారు. విద్యాసంస్థల అధినేత కావడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్న వారి ఓటుతో పాటు యాజమాన్యాల సపోర్ట్ ఉంటుందని భావిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కూడా వ్యాపార సంఘం నుంచి వచ్చారు. బీజేపీ ఎంపీలను ప్రధానంగా నమ్ముకొని ముందుకు సాగుతున్న పరిస్థితి కొనసాగుతుంది బీజేపీ శ్రేణులుకూడా కాంగ్రెస్ పార్టీకి ధీటుగా ఓటు కోసం కష్టపడుతున్నారు. ప్రధానంగా పోటీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ,ప్రసన్న హరికృష్ణ మధ్య జరుగుతుంది. అయితే పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో? అనేది పరిశీలకులుఎదురు చూస్తున్నారు బీజేపీకి ప్రతిష్ఠాత్మక పోరు,కాంగ్రెస్‌కు రిఫరెండంఎమ్మెల్సీ ప్రచార శైలి పరిశీలిస్తే ఈ ఎన్నికలను బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోగా, కాంగ్రెస్ రిఫరెండంగాతీసుకున్నట్లుకన్పిస్తోంది సోమవారం మూడుజిల్లాల్లో ప్రచారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం పరిశీలిస్తే ఇదేఅర్థమవుతుంది. తాను ఇచ్చిన హామీలు నెరవేర్చినట్లు మీకు నమ్మకం ఉంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింతర్వాత ఇచ్చినఉద్యోగాలు, రైతు భరోసా, సన్నబియ్యం, బోనస్ ఇలా పథకాల్ని పథకాలను వివరిస్తూ మేధావులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించాలని న్నారు. ఒకవేళ తాను పథకాలు ఇవ్వలేదని నమ్మకం ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా, ఇతర పార్టీలకు ఓటు వేసుకోవాలని సూచించారు. దీనిబట్టి తన పది నెలల పాలనపై ఓటర్లకు రిఫరెండం కోరినట్లు అర్థం చేసుకోవచ్చు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ ఇద్దరూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం దక్కించుకుని ఆ రెండు పార్టీలకు సమాధానంగా చూపించాలని రేవంత్ రెడ్డి ఎత్తుగడ. బీజేపీ విషయానికి వస్తే ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అన్ని పక్కన పెట్టి ప్రచారం కోసం ఎక్కువ సమయం వెచ్చించారు. అంటే ఈ ఎన్నికల్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లే! ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంది కాబట్టి, ఆ పార్టీ కాకుండా కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. గెలుపే ప్రధానంగా రంగంలోకి దిగిన అభ్యర్థులు ఎక్కడ కూడా వెనక్కి తగ్గడం లేదు. ఎమ్మెల్యే ఎన్నికలను తలపించే విధంగా భారీ ఎత్తున డబ్బు పంచేందుకు సిద్ధమయ్యారని తెలిసింది.

## తెలంగాణలో అగ్రికల్చర్ ఎమర్జెన్సీ!

మొదటిపేజీ తరువాయి..

నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని కేటీఆర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని ఆక్షేపించారు. భారాసకు ఓటు ఎందుకు వేయలేదా అని ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారన్న కేటీఆర్.. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే కేసీఆర్ విలువ తెలుస్తోందని అన్నారు. ప్రజలు పునరాలోచనలో పడ్డారని, మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం ఖాయమని అన్నారు.

## తెలంగాణలో అగ్రికల్చర్ ఎమర్జెన్సీ!

మొదటిపేజీ తరువాయి..

నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని కేటీఆర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని ఆక్షేపించారు. భారాసకు ఓటు ఎందుకు వేయలేదా అని ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారన్న కేటీఆర్... రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే కేసీఆర్ విలువ తెలుస్తోందని అన్నారు. ప్రజలు పునరాలోచనలో పడ్డారని, మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం ఖాయమని అన్నారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

మొదటిపేజీ తరువాయి..

కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## కాంగ్రెస్ పాలనలో గడ్డుకాలమే!

మొదటిపేజీ తరువాయి..

హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దుంకినయి. కాంగ్రెస్ పాలనలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది. పాలనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో బిజీగా ఉన్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## హైదరాబాద్‌లో డేంజర్ బెల్స్

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు. మరోవైపు.. నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు.. జూపార్క్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్లో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎక్కడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లో గాలి నాణ్యత 0 నుంచి 50లోపు నమోదైతే ఆ గాలి స్వచ్ఛంగా ఉన్నట్టని.. అదే 51 నుంచి 100 వరకు ఉంటే గాలి నాణ్యత సంతృప్తికర స్థాయిలో ఉందని తెలిపిన అధికారులు.. 101 నుంచి 200 మధ్య ఉంటే కాస్త అనారోగ్యకరమని, 200 నుంచి 300 వరకు ఉంటే పూర్ క్వాలిటీ అని, 301 నుంచి 400 వరకు ఉంటే వెరీ పూర్ క్వాలిటీ అని పేర్కొన్నారు. ఇక.. 401 నుంచి 500 వరకు ఉంటే మాత్రం అది అత్యంత ప్రమాదకర స్థాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో.. సోమవారం సనత్నగర్లో 431 ఏక్యూఐ నమోదు కావటం కాస్త ఆందోళన కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు. గతేడాది.. నవంబర్ 25వ తేదీన సనత్నగర్లో 298, డిసెంబర్లో 229, జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. అయితే.. సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అక్కడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. అయితే.. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్లోని సనత్ నగర్లో ఎయిర్ క్వాలిటీ లెక్కించే మీటర్ పక్కన.. రెండు కంపెనీలకు చెందిన జనరేటర్లు ఉన్నాయని టీజీ పీసీబీ సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ తెలిపారు.

## నమ్మి ఓట్లేస్తే రైతులకు రేవంత్‌రెడ్డి చుక్కలు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. అబద్ధాలు చెప్పి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. బోగస్ మాటలు మాట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో, అబద్ధాలు మాట్లాడడం మానుకో అని హెచ్చరించారు. రైతు బంధు ఇవ్వలేదు, రుణమాఫీ పూర్తి చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 26-2-2025





## శ్రీశైలంలో శివ స్వాములపై పోలీసుల దాడిని ఖండించిన రాజాసింగ్



కూకట్ పల్లి ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో శివ స్వాములపై పోలీసుల దాడి ని ఖండించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ స్వాములపై పోలీసులు దాడి చేయడం దారుణమని శ్రీశైలం దేవస్థానం వెళ్ళిన స్వాములపై దాడి చేసిన పోలీసులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేసును నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివ స్వాములు దుకాణదారుడి తో వాగిద్వాదం జరుగుతుండగా అక్కడికి చేరుకున్న పోలీసులు శివ స్వాములపై ఎలా లాఠీ ఛార్జ్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిపి ఈ విషయమయి స్పందించి దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం మాలలో ఉన్నారని చూడకుండా హేయంగా మూర[illegible]త్వంతో దాడి చేయడం సిగ్గుచేటని ఏదైనా తప్పు జరిగి ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి కానీ ఒక పుణ్యక్షేత్రంలో శివ స్వాములపై దాడి హేయమైనా చర్యగా ఆయన అభివర్ణించారు. ఇది ప్రతి ఒక్క హిందువు ఖండించాలని ఆయన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను కోరారు.

## వేసవిలో నిరంతర విద్యుత్ కోసం శ్రమిస్తున్న విద్యుత్ అధికారులు



కూకట్ పల్లి ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని ఫిరోజ్ కూడా బాలానగర్ గౌతమ్ నగర్ నాగార్జున కాలనీ రాజు కాలనీ శోభన కాలనీ చరబండ రాజు కాలనీ సాయి నగర్ ఐడిపిఎల్ రంగారెడ్డి నగర్ ప్రాంత వాసులకు వేసవిలో నిరంతర విద్యుత్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు తూచా తప్ప కుండా పాటిస్తూ పారిశ్రామిక వాణిజ్య నివాస వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని బోయిన్ పల్లి విద్యుత్ అధికారులు మీడియాకు తెలిపారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే బోయిన్ పల్లి వాసులు 9490619738 కి కాల్ చేయాలని ఫిరోజ్ గూడ గౌతమ్ నగర్ వాసులు 9490619740 కాల్ చేయాలని ఐడిపిఎల్ రాజు కాలనీ వాసులు 9490619744 కాల్ చేయాలని బాలానగర్ వాసులు 9490619742 కి కాల్ చేయాలని రంగారెడ్డి నగర్ వాసులు 9490619746 కి కాల్ చేయాలని విద్యుత్ అధికారులు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉత్తర్వులను తూచా తప్పకుండా పాటిస్తూ వినియోగదారులకు అందుబాటులో ఉంటామని విద్యుత్ అధికారులు తెలిపారు.

## మార్చి ఒకటి నుండి రేషన్ కార్డుల పంపిణీ... మంత్రి పొన్నం ప్రభాకర్



కూకట్ పల్లి ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ జరుగుతున్న జిల్లాలు తప్ప రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్ హైదరాబాద్ జంట నగరాలలో మార్చి ఒకటి నుండి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ నీలగిరి వార్తకు తెలిపారు. రాష్ట్రంలో మొదటిగా ఉమ్మడి రంగారెడ్డి వికారాబాద్ హైదరాబాద్ మేడ్చల్ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. రంగారెడ్డి లో 24 వేల కొత్త రేషన్ కార్డులు వికారాబాద్ లో 22 వేల కొత్త రేషన్ కార్డులు మేడ్చల్ జిల్లాలో 61 రేషన్ కార్డులు హైదరాబాద్ నగర్ వ్యాప్తంగా 2085 రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని దీనికి చివరి గడువు అంటూ ఏమీ లేదని మంత్రి ప్రజలకు తెలిపారు.

## మద్యం మత్తులో రోడ్డుపై మూవీ ఆర్టిస్ట్ మేకల సరిత హంగామా

కూకట్ పల్లి ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

మధురానగర్ మెయిన్ రోడ్ లో అతిగా మద్యం సేవించిన మేకల సరిత మద్యం మత్తులో చరణ్ అనే వ్యక్తిపై దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చిన రీతిలో బూతు మాటలు తిడుతూ అతనిపై దాడికి ప్రయత్నించడంతో స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయమై అక్కడే గమనిస్తున్న వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమెను ఎంత సర్ది చెప్పినా వినకపోవడం సరి కదా మహిళ హోంగార్డ్ పై దాడికి దిగింది. గంటలపాటు పోలీసులకు సైతం చుక్కలు చూపిస్తూ నానా బూతులు తిడుతూ డాన్సులు చేస్తూ విచ్చలవిడిగా వ్యవరించిన మేకల సరిత పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. చివరికి పోలీసులు ఆమె భర్త రాజేష్ కు సమాచారం ఇచ్చి అతనినీ రప్పించి మేకల సరితను ఇంటికి తరలించారు. అక్కడ జరిగిన తథంగంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పోలీసులు మధురానగర్ పోలీస్ స్టేషన్ లో మేకల సరిత పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నాడు మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011



మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

## ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి దాని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సి సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు.

ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఎఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శాని



టేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను బి ఎన్ పి ఎస్ సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్య శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నాం. 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉన్నది. ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయన జిల్లా ఎస్పీ సింధుశర్మ వెల్లడి. ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 54, లొకేషన్లు 27 పోలింగ్ జరుగుతుందనీ తెలిపి న్నారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. 8 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 08 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్



టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి డిఎస్పిలు /04 సిఐలు/ 80 ఎస్ఐలు/33 ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు/ 58 కానిస్టేబుళ్లు/ 174 హోమ్ గార్డ్స్/35 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 312 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐ లు సర్కిల్ పరిధిలో డిఎస్పిలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని ఎస్పి మేడం గారు తెలిపారు. సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలి అని ఎస్పి కోరారు. క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, బయట ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు. 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నది, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## కామారెడ్డి బార్ కౌన్సిల్ అసోసియేషన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి పుట్కూరి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం. న్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మె ల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పా ర్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరపున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్న అన్నారు.

## వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను సందర్శించిన నాబార్డ్ అధికారులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు భారతదేశంలో గొప్ప స్థానాన్ని సాధించుకుంది. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ సొసైటీ అంచెలంచలుగా ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను నాభార్డు అధికారులు సందర్శించారు. నాబార్డు సంస్థ దేశంలో 30 సంఘాలను ఎంచుకోగా అందులో వేములవాడ సొసైటీ ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, పాలకవర్గం సభ్యులను మంగళవారం నా బార్డు అధికారులు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక కొరకు సూచనలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు నాబార్డ్ అధికారులు రమేష్ బాబు కామేశ్వరరావు నిధితివారి ఏజీఎం నాగరాజు వైస్ చైర్మన్ లక్ష్మికాంత రావు సురేందర్ రెడ్డి సంజీవ రెడ్డి రాజయ్య రమేష్ ప్యాక్స్ సీఈఓ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు..

# రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**.ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి చిన్నమైల్ అంజిరెడ్డి**

**. ఎం ఎల్ సి గా గెలిచిన తర్వాత తన జీతం డబ్బులతో ప్రభుత్వ పాఠశాలల పునర్ధరణ**

**బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజక వర్గాల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు కోసం ఎల్కతుర్తి మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతు ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న వ్యక్తి చిన్నమైల్ అంజిరెడ్డి ఎం ఎల్ సి గా గెలిచిన తర్వాత తన జీతం డబ్బులతో ప్రభుత్వ పాఠశాలల పునర్ధరణ చేస్తానని అంతేకాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి ఒత్తిడి లేకుంట ఫ్రీ హెల్ప్ లైన్స్ ను ప్రారంభిస్తానని అసలు తెలంగాణ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం అవుతుంది అందువలన పట్టభద్రులు ఆలోచించి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు కోసం మొదటి సిరియల్ నెంబరు పై(1) వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల శక్తి కేంద్రం అధ్యక్షులు బూత్ అధ్యక్షులు ప్రతి గ్రామ ప్రభారీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**ప్రజాసంక్షేమసంఘంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండారు నాగరాజు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) ఫిబ్రవరి 25

మునగాల:ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వివిధ ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారు నాగరాజు అన్నారు. మంగళవారం బరాఖత్ గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం సంక్షేమంతో పాటు విద్యారంగా పటిష్టతకై నెలకొన్న వ్యవస్థ వల్ల మన వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో 2007 లో, 2013 లో, 2019 లో ఎన్నికలు జరిగాయన్నారు.మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయని మరి ఈ మూడు సార్లు అనగా 18 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలు నెరవేర్చబడ్డాయని ఆలోచించాల్సిన అవసరత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ఎవరైనా ఓటు వేసేటప్పుడు నేను వేసే ఓటు ద్వారా ఎన్నిక కాబడే వ్యక్తి నాకైనా ఉపయోగపడాలి లేదా నేను పనిచేసే వ్యవస్థ కైనా ఉపయోగపడాలని అనుకుంటాడు కానీ ఈ మూడు సార్లు మనం వేసిన ఓటు అలా మనకు ఏమైనా ఉపయోగించబడ్డదని ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. గెలిచిన వారి హెూదా వారి ఆస్తులు సంపాదనకు ఉపయోగ పడ్డదాఆలోచించాల్సినఅవసరం ఉందన్నారు.ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం పోరాడుతున్నటువంటి వ్యక్తి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుంటే ఉపాధ్యాయ వ్యవస్థ బాగుపడుతుందని అన్నారు. సమావేశంలో గణేష్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయు లైన వేళ

**అలరించిన స్వపరిపాలన దినోత్సవం**

**ఒక్కరోజు పరిపాలనలో పలువురిని ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరి వార్త: ఫిబ్రవరి 25

మునగాల:మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నంతపాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగాస్వపరిపాలన దినోత్సవాన్నినిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా ఒక్కరోజు తమ ప్రతిభ పాటవాలతో తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యని బోధించారు.ఒక్కరోజువారి విధులను చక్కగా నిర్వర్తించారు. కలెక్టర్ గా, డి ఈ ఓగా, ఎంఈఓగా, ఎంపీడీవోగా, ఎంఈఓగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా, అటెండర్లుగా, విధులు సక్రమంగానిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని సంస్కృతి సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ప్రదర్శనలతోఅలరించారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థులకు బాలల సప్పరిపాలనదినోత్సవం శుభాకాంక్షలు తెలియపరిచారు.

# వుట్కూరి నరేందర్ రెడ్డి ఎం ఎల్ సి గెలుపు కోసం గడపగడప ప్రచారం

**. విద్య విలువలు తెలిసిన విద్యావేత్త**

**. కరీంనగర్ గర్వించే ముద్దుబిడ్డగా ప్రజాక్షేత్రంలోకి ప్రవేశించి సమాజాభివృద్ధికి బాటలు వేయబోతున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**. పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**

**. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వుటుకూరిని భారీ మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని గడపగడప తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ నిస్వార్థంగా, నిబద్ధత,విధేయతతో సమిష్టి కృషితో సమాజం గర్వించే విధంగా అంకితభావంతో తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిశ దశగా నిలుస్తున్నటువంటి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో పట్టభద్రులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంత ఉందని పేర్కొన్నారు మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చిన్న నాటి నుండే శ్రమను నమ్ముకుని విద్య సంస్థలను నెలకొల్పి లక్షలాది విద్యాకుసుమాలను తీర్చిదిద్దిన విద్యావేత్త నరేందర్ రెడ్డి అని తెలిపారు తను నెలకొల్పిన విద్య సంస్థలలో సుమారు 5000 కుటుంబాలు ప్రత్యేకంగాను 2000 పరోక్షంగాను ఉపాధిని పొందుతున్నారని 50000 పైచిలుకు విద్యార్థులు ఆల్ఫోర్స్ విద్య సంస్థలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు కార్పొరేట్ స్థాయిలో విద్యను విజయ పరంపరను కొనసాగిస్తూ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను ఉచితంగా అందిస్తూ సమాజ సేవకునిగా గుర్తింపు పొంది విద్యతోపాటు సమాజ సేవ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకొని తెలంగాణ ఖ్యాతిని రెట్టింపు చేశారని తెలిపారు విద్యా విలువలు తెలిసిన విద్యావేత్త నరేందర్ రెడ్డిని ఈనెల 27 జరగబోయేటువంటి పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు క్రమ సంఖ్య రెండులో (1) నమోదు చేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో

మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్ అంబాల జగన్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల యువరాజ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహూ అంచనగిరి వెంకటేష్ గోడిశాల వినయ్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా మునగాల విజ్ఞాన మహెూత్సవం

**జాతీయ సైన్స్ దినోత్సవ విజ్ఞానమహెూత్సవ వేడుకలను ప్రారంభించిన ఎంఈఓ పి వెంకటేశ్వర్లు**

**76 సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలను ప్రదర్శించిన చిన్నారులు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:విద్యార్థులు అన్వేషణ ద్వారా తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా, మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం నేతృత్వంలో నిర్వహించిన "మునగాల విజ్ఞానోత్సవం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రయోగపూర్వకంగా స్వయంగా తెలుసుకున్న విషయాలు పూర్తి విజ్ఞానాన్ని అందిస్తాయని ఆయన అన్నారు.మండల విద్యా శాఖ సౌజన్యంతో, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం భాగస్వామ్యంతో ఆద్యంతం అట్టహాసంగా నిర్వహించిన ఈ సైన్స్ దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన చిన్నారులు 76 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారని సైన్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు, విజ్ఞాన వేడుకల కన్వీనర్ శ్రీరామ్ శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ తో పాటు నృత్య రూపకాలు కూడా అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశ్రాంత మండల విద్యాధికారి కీర్తిశేషులు గంధం నర్సయ్య గారి విజ్ఞాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ మండల విద్యాధికారులు గుండు సైదులు, ఓరుగంటి రవితో పాటు మండలవిద్యాధికారి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరెడ్డి,టి.లక్ష్మి నరసింహారావు, ప్రిన్సిపల్ బోర సైదయ్య గౌడ్,లను, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాసరావు,ఎండి యాకుబ్ అలీ, శ్రీనివాసరావు,గోవర్ధన్, జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ఆజంఅలీ, తదితరులను,అబ్దుల్ కలామ్ సైన్స్ ఫోరంపక్షాన ఘనంగా సన్మానించారు.ఈవిజ్ఞానఉత్సవంలో చక్కని ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు వల్లపట్ల దయానంద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ సైన్సు గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గాయత్రి, పాల్గొన్నారు.

# 27న ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో టూ వీలర్ ఫోర్ వీలర్ వేలంపాట

దేవరకొండ నీలగిరి వార్త

ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపర్డెంటెంట్ నలగొండ వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ దేవరకొండ నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన టు వీలర్ ఫోర్ వీలర్ గల వాహనాలను వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ ఎస్. శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ వేలంపాట నందు పాల్గొనదలచిన వారు ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు ద్విచక్ర వాహనాలకు పదివేల రూపాయలు ఫోర్ వీలర్స్ కు 30 వేల రూపాయలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి వాహన వేలం పాట నందు ఇలాంటి వాహనం కొనని ఎడల వారి యొక్క డిపాజిట్ తిరిగి వాపస్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనం వేలం పాటలో పాల్గొనే వారు 27- 2-25 గురువారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 26



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది మద్దిరాల మండల పరిధిలో నిగోరంట్ల గ్రామంలో మంగళవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై వీరన్న గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల పైన గంజాయి డ్రగ్స్ మొత్తు మందులపై మరియు రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందం చే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏఎస్ఐ పొనుగోటి మల్లయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు యువతీ యువకుల ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దని సూచించారు బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటీపీ వివరాలు ఇతరులకు తెలుపవద్దని ఇతరులు ఆశ సూపితే వాటికి ఆకర్షితులు కావద్దని హెచ్చరించారు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ ను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని అన్నారు అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంగా ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దు అన్నారు వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు మొబైల్ యాప్‌లలో వచ్చేటటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయవద్దని అన్నారు యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని కోరారు గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నిలబవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు అనంతరం పోలీస్ కళాబృందం చక్కటి సాంస్కృతిగా పాటలతో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షరీఫ్ ఉన్నత బేగం మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్స్ రాజేష్ హెూంగార్డు వెంకన్న కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య సిబ్బంది కురులింగం కృష్ణ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివస్వాముల ఇరుముడి మహెూత్సవ వేడుకలు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) ఫిబ్రవరి 25

మునగాల: మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో గురప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శివస్వాముల ఇరుముడి మహెూత్సవ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య రాంబాయమ్మ దంపతులు పాల్గొన్నారు.ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కొరారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, గ్రామ శాఖఅధ్యక్షుడు వట్యావుల సైదులు, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,మండలకాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి,గిరిజనశక్తి మండల అధ్యక్షుడు మళోత్ మహేష్, లొడంగిశంకర్, మహేష్, శివభక్తులుప్రజలు పాల్గొన్నారు.


# కామారెడ్డి సబ్ డివిజన్ ఏరియాలో ఉన్న అన్ని కల్లు కాంపౌండ్ లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**18 సంవత్సరాల లోపు పిల్లల్ని అనుమతించరాదు వాళ్లకు విక్రయించరాదు**

**కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి,**


కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి సబ్ డివిజన్ ఏరియాలో ఉన్న అన్ని కల్లు కాంపౌండ్‌ల యజమానులను పిలిచి మంగళవారం రోజున మీటింగ్ పెట్టడం జరిగింది. దీనిలో భాగంగా ఏఎస్పీ కామారెడ్డి చైతన్య రెడ్డి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి కల్లు దుఖానంలో కనీసం 6 సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, 18 ఏళ్ల వయసు లోపు పిల్లలని ఎట్టి పరిస్థితిలో కల్లు దుఖానం లోపలికి రానివ్వకూడదు అని, పిల్లలకు కల్లు కూడా విక్రయించకూడదు అని ఆదేశించడం జరిగింది. అంతేగాక కల్లు కాంపౌండ్ లో చిన్న పిల్లలు కనబడితే ఆ కాంపౌండ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. మీటింగ్ కి కామారెడ్డి పట్టణ, ఇతర మండలాల నుండి వివిధ కల్లు కాంపౌండ్ ల యజమానులు హాజరు అయినారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటేయండి.

**ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావ్ విస్తృత ప్రచారం**



నీలగిరి వార్త ఫిబ్రవరి 26 :పెదపల్లి జిల్లా ప్రతినిధి:

ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా. రామగుండం నియోజకవర్గంలో పట్టుభద్రుల ను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావ్ కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణంలోని లిటిల్ సిటిజన్ స్కూల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ సిటిజన్ స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు,సమ్మిరెడ్డి సలీం, కాంగ్రెస్ నాయకులు వాజీద్ ఖాన్,మొహమ్మద్ రహీమ్, నరేందర్,శ్యామ్, మురళి, జావేద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌కు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కలిసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గం పలు సమస్యల పై సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ సందర్భంగా హైదరాబాద్ –పూర్ణ ప్యాసింజర్ ను చిట్టిగిద్ద రైల్వే స్టేషన్ లో ఆపాలని, హుబ్లీ ఎక్స్ ప్రెస్స్ ,మచిలీపట్నం – బీదర్ . ఎల్.టి.టి. ట్రైన్ ను శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ఆపాలని, అంతేకాక నవాబుపేట్ మండలంలో ఒకటి చించల్ పేట్, చిట్టి గిద్ద .ముబారక్ పూర్ గ్రామాలలో మూడు అండర్ రైల్వే బ్రిడ్జిలు మంజూరు చేయాలని మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు.

## ఘనంగా బీహెచ్ఈఎల్ 2000 బ్యాచ్(సిల్వర్ జూబ్లీ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





శేరిలింగంపల్లి: ( బెల్ )నీలగిరి వార్త

జడ్.పి.హెచ్.ఎస్ బీహెచ్ఈఎల్ 2000 బ్యాచ్ విద్యార్థులు... 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ"''' కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పుడు పాఠాలు నేర్పించిన టీచర్లు అందర్నీ పిలిచి శాలువాలు, పూల దండలు, మొక్కలు,, మెమొంటోలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా టీచర్లందరూ విద్యార్థుల తీరును చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా విద్యార్థులు మ రింత పైకి ఎదగాలని, మరిన్ని గొప్ప గొప్ప ఆశయాలను పూర్తి చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆట పాటలతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సం తోషంగా ఉందని విద్యార్థుల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎల్ జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల తో పాటు పలువురు పాల్గొన్నారు...

## పరమేశ్వరుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్**

**- శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శేరిలింగంపల్లి నేత రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, స్వామి ఆశిస్సులతో కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని, అప్పుడే సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతయని వెల్లడించారు. ప్రజలంతా ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో కొలిచి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, కోరిన కోర్కెలు నెరవేరాలి అని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని రవీందర్ యాదవ్ కోరుకున్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ సజావుగా నిర్వహిం చేందుకు చీఫ్ సుఫరింతెన్డేంట్లు పూర్తి బాద్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

మంగళవారం సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డేంట్లు , మండల విద్యాదికారు లకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి21.03.2025 నుండి ప్రా రంభం అవుతాయని,జిల్లాలో 69 పరీక్ష సెంటర్లు ఏర్పా టు చేయడం జరుగిందని, ఉదయం9.30 నుండి మద్యా హ్నాం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవా ల్సిందిగా కోరడమైనది, అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతి రోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకో వాల్సిందిగా సూచించారు. విద్యార్థులు , పరీక్షలను నిర్వ హించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు , సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూ చించారు. పరీక్ష కేంద్రంలో , పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు 6450 బాలురు , 6453 మంది బాలికలు, మొత్తం 12903 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతిం చరాదని, మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏ ర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విద్యాదికారులు , ప్రదానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్న రైతులు అభినందనీయులు



**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం కలెక్టరేట్ లో కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే బహులార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు దుద్యాల మండలం, లగచర్ల గ్రామ సర్వే నెంబర్ 102 లోని 22 మంది రైతులకు సంబంధించిన 31.35 ఎకరాల భూమికి 6 కోట్ల 38 లక్షల నష్ట పరిహార చెక్కులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... మీ త్యాగాల ఫలితంగా కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు సన్నద్ధం అవుతుందన్నారు. రైతుల సహకారం వల్ల పరిశ్రమలు రావడంతో కొడంగల్ ప్రాంత అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. భూములు ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల రూపంలో నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నష్ట పరిహారం ద్వారా వచ్చిన డబ్బులను కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటీ శారద, అసిస్టెంట్ జోన్ మేనేజర్ అజీమా సుల్తానా, దుద్యాల తాసిల్దార్ కిషన్, రైతులు పాల్గొన్నారు.

## యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మానం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గంట యోగ – జీవితకాల ఆరోగ్యకర జీవితం అని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు.యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు .నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు అని గుల్మోహర్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు. యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు. ఏడు సంవత్సరాల నుండి గుల్మోహర్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు. సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీభేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్టిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్ నాయక్ ధనలక్ష్మి, కీమ్చుంద్, శ్రీశైలం,సురేష్ , శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాం



**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు నిర్మాణం పనులను కాలనీ వాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి సిసి రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలించడం జరిగినదని, జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయ శక్తులా కృషి చేస్తానని తెలిపారు, ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

కార్యక్రమంలో జెపి నగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, కాలనీ వాసులు రాఘవరావు, సంపత్ రెడ్డి , అశోక్ , వెంకటరెడ్డి, డాక్టర్ సుధాకర్ , ఓంకార్, శ్రీనివాసరెడ్డి , కృష్ణమూర్తి, రవీంద్రనాథ్, శ్రీనివాసరావు, వెంకటరత్నం, వీరయ్య, వెంకటరెడ్డి, వర్మ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హలీం విక్రయదారులతో సర్కిళ్ళ వారిగా సమావేశం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్లోని హలీం విక్రయదారులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి హలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయడం గురించి వివరించారు.

ఈ సమావేశంలో డా.విల్సన్ డిడి పశువైద్యాధికారి అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్, అలాగే అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లనర్స్ అన్ని సర్కిల అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా హాజరయ్యారు.

## పలు సీసీ రోడ్లకు రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 65 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..అలిండ్ సొసైటీ, భాగ్యలక్ష్మి నగర్ ఫేస్ –2 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్దన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో శివరాత్రి సందర్భంగా హనుమాన్ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమం చేపట్టారు. ఉదయం 8 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,మండల పూజలు, పంచసూక్త హావనము, రుద్ర హావనము నిర్వహించారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించి పోయారు. భక్తులు శివపార్వతులకు ఓడి బియ్యం సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ దృశ్య వైన్స్‌ను బార్లను బంద్ చేయించిన ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ షాకీర్ హైమద్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల వైన్ షాప్ లు, బార్ , కల్లు డిపో లు, కల్లు దుకాణాలు మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 25-02-2025 సాయంత్రం 4 గంటల నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేసారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేనియెడల నిబంధనలను తుంగలో తొక్కి ఎవరైనా ఉల్లంగించిన కళ్ళు దుకాణాలు కానీ , వైన్స్, బెల్ట్ షాపులు , దొంగ చాటుగా ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆప్కారి శాఖ ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ షాకీర అహ్మద్. తెలిపారు ఆయన వెంట ఆప్కారి శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు, గంగాధర్ రాజమోహన్ , పాటు ఆప్కారి శాఖ సిబ్బంది ఉన్నారు.

# ఈనాడు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన సాయి సిద్ధార్థ పాఠశాల యజమాన్యం



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:
మంగళవారం రోజున దేవరకొండ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఈనాడు దినపత్రిక ఆద్వర్యంలో ఈనాడు ప్రతిభ పాఠవ పోటీలు రీజినల్ స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీల్లో దేవరకొండ, కొండమల్లేపల్లిలో గల వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇట్టి పోటీలలో భాగంగా వివిధ పోటీలో కొండమల్లేపల్లిలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులు పొందడం జరిగింది. వ్యాసరచన పోటీలో పదవ తరగతి విద్యార్థిని ఎస్.కె.రియా ప్రథమ బహుమతి అలాగే చిత్రలేఖం పోటీ యందు పదవ తరగతి విద్యార్థిని బి.సౌజన్య ద్వితీయ బహుమతిని పొందడం జరిగింది. ఇట్టి విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు దేవరకొండ డివిజన్ ఏఎస్పి మౌనిక మేడం గారిచే బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్ ,సఫియా, కిరణ్ తదితరులు అభినందించడం జరిగింది.

# నేడు కీర్తిశేషులు రమావత్ బీమా నాయక్ 8వ వర్ధంతి

### ముఖ్యఅతిథిగా హాజరవుతున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి దేవరకొండ నియోజకవర్గం బంజారా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్



దేవరకొండ నీలగిరి వార్త
గిరిజన ముద్దుబిడ్డ కీర్తిశేషులు రమావత్ భీమా నాయక్ ఎనిమిదవ వర్ధంతి బుధవారం స్థానిక బంజారా భవన్లో 9:30 కు నిర్వహించనున్నట్లు దేవరకొండ నియోజకవర్గం బంజారా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై బంజారా భవన్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గ గిరిజన నాయకులు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# గర్గుల్ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్స్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి డిఇఓ రాజు, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా డిఇఓ రాజు మాట్లాడుతూ గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్ నిర్వహించడం జరిగిందని,చాలా ఆనందంగా ఉందని, చాలా అద్భుతమైన ప్రదర్శనలు ప్రాజెక్టులు చూయించడం జరిగింది, ఇంత చక్కటి సైన్స్ ఫెయిర్ చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ తరపున విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో 45 నిమిషాలకు ఒకసారి అన్ని క్లాసులకు బేల్లు వినిపించే విధంగా చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాల గంగాధర్ ను అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాలగంగాధర్, బయో సైన్స్ ఉపాధ్యాయులు సుస్మిత, దయానంద్, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, హింది పండితులు శ్యామ్ మరియు ఇతర ఉపాధ్యాయులు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సహాయం



దేవరకొండ నీలగిరి వార్త
సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన సయ్యద్ బాషా ,సలీమా దంపతులకు ఇద్దరు సంతానం కుమారుడు సమీర్ ,కుమార్తె రిజ్వాన .అబ్బాయి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు .అమ్మాయి ఐదో తరగతి చదువుతున్నది. కొన్ని సంవత్సరాల క్రితం భార్యాభర్తలిద్దరికీ చిన్న గొడవ జరగగా సలీమా ఒంటికి నిప్పంటించుకోవడంతో ఆ కుటుంబానికి కష్టాలు మొదలయ్యాయి.శరీరం తీవ్రంగా కాలిపోవడంతో కొన్నాళ్లు ఆమె మంచానికి పరిమితం అయింది. తర్వాత భర్త కూడా వదిలి వెళ్లడంతో ఆమె కష్టాలు మరింత ఎక్కువయ్యాయి.కుటుంబ భారాన్ని మోసే బాధ్యత సలీమ పై పడింది. కాలిన గాయాలతోటి కొన్ని రోజులు కూలి పనులకు వెళ్లి పిల్లలను పోషించింది .ఎండకు ఎక్కువగా వెళ్లడం వల్ల కాలిన గాయలతో పని చేయలేక నరాల నొప్పులు రావడం వల్ల మళ్ళీ మంచానబడింది. కాళ్ళ నరాలు కూడా పనిచేయకపోవడంతో ఆమె ఇప్పుడు నిలబడడం కూడా కష్టం అయిపోయింది. ఇప్పటివరకు ఊర్లోని కొంతమంది దాతలు సహకారంతో జీవనం సాగిస్తున్నారు .ఆమె మంచాన పడడంతో కుమార్తె రిజ్వానకు తన తల్లికి తల్లిగా మారి సేవలు చేయాల్సి వస్తుంది.వంట చేసి తన తల్లికి తినిపించి ఇద్దరు పిల్లలు స్కూల్ కి వెళ్తున్నారు.కనీసం తల్లికి పింఛన్ కి అప్లై చేయడానికి కూడా తన వేలిముద్రలు సహకరించలేకపోవడంతో దాతల సహాయం కోరుకుంటుంది . పత్రికల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సంస్థ ఈరోజు వారు సూర్యాపేటలోని ప్రభుత్వ హాస్పిటల్కి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారికి 15,000/-రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం విద్యకు అడ్డుకాకూడదు



### గిరిజన బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఏ ఎస్ పిపి. మౌనిక

దేవరకొండ నీలగిరి వార్త
ఆడపిల్లలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యను కొనసాగించాలని అత్యంత ప్రాముఖ్యతగా చదువును ఎంచుకోవాలని అప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుందని ఏ ఎస్ పి, పి. మౌనిక ఐపీఎస్ అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ఆమె మాట్లాడుతూ జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని సమయం పోతే తిరిగి రాదని ఆటలు పాటలు తోపాటు విద్య కూడా అవసరమని తెలిపారు. చిన్నారులు భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని ఆమె తెలిపారు. ఏ కోణంలో చూసినా విద్య అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు పేదరికం విద్యకు అడ్డుకాకూడదని ప్రభుత్వం అన్ని వర్గాలకు సమానంగా విద్యా అవకాశాలు అందుకునే విధంగా కేజీ టు పీజీ వరకు ఉచితంగా విద్యను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెరుగైన విద్యను పొందినప్పుడే ప్రస్తుతం ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో నెగ్గడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యా ప్రమాణాలను పెంచుకునే పెంచుకునేందుకు స్టీల్ డెవలప్మెంట్ సంబంధించినటువంటి ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ శాఖను ద్వారా దీర్ఘకాలికంగా ఎదు ర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజ్మీరా రమేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు రమాదేవి, అంజిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ వ్యాధికి భయపడవద్దు.. ముందస్తు చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చు

### యశోద హాస్పిటల్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నివాళిక



నీలగిరి వార్త, సూర్యాపేట:-
కాన్సర్ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా కాన్సర్ వ్యాధి నుండి బయటపడవచ్చని యశోదా హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ నివాళిక అన్నారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో పొగాకు నమలడం, సిగరెట్ త్రాగడం వలన కాన్సర్ వచ్చేదని, కాని ప్రస్తుతం మనం తీసుకునే ఆహారం, జీవన విధానం, శారీరక శ్రమ, సరైన వ్యాయామం లేకపోవడం వలన, బయట జంక్ ఫుడ్ తినడం వలన కాన్సర్ వ్యాధి వస్తుందని అన్నారు. మహిళలలో ఎక్కువగా సర్వికల్ కాన్సర్ వ్యాధి వస్తుందని, ఇది ముందుగా గుర్తించి 4 నుండి 5 వారాల పాటు రేడియేషన్ థెరఫి, తరువాత కిమో థెరఫి, బ్రాచి థెరఫిల చికిత్స అందజేస్తామని చెప్పారు. యశోద ఆసుపత్రి నందు అత్యాధునిక ఎమ్ ఆర్ లినాక్ పరికరం ద్వారా అత్యంత శక్తివంతమైన కిరణాలు శరీర భాగాలపై పంపి కాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చని అన్నారు. చికిత్స కోసం డబ్బులు ఖర్చు చేయలేని పేదల కోసం ఆరోగ్య శ్రీ పధకం ద్వారా యశోద ఆసుపత్రి నందు అత్యాదునిక రేడియేషన్, కిమో థెరఫి చికిత్స లభిస్తుందని అన్నారు. సూర్యాపేట కు చెందిన మహిళలు భిక్షమమ్మ, మైసమ్మ, మంగమ్మ, విజయ లక్ష్మి, నర్సమ్మలు కాన్సర్ వ్యాధి కి భయపడకుండా యశోద ఆసుపత్రి నందు చికిత్స పొంది ఇప్పుడు ఆరోగ్యంగా వున్నారని, ప్రతి ఒక్కరూ ముందస్తుగా కాన్సర్ వ్యాధిని గుర్తిం చినట్లయితే వారికి సరైన చికిత్స లభిస్తుందని అన్నారు. మహిళలు సరైన పరిక్షలు చేయించక పోవడం వలన కాన్సర్ వ్యాధిని గుర్తించ లేక పోతున్నామని అన్నారు.
దేశంలో అత్యాధునిక ఎమ్ ఆర్ లినాక్ పరికరం ద్వారా రేడియేషన్ థెరపీ యశోద ఆసుపత్రి నందు లభిస్తుందని ఆమె తెలిపారు. మహిళలకు ఎక్కువగా హెచ్ పివి వైరస్ వలన సర్వికల్ కాన్సర్ వస్తుందని, ఈ వైరస్ సోకకుండా వుండేందుకు హెచ్ పివి వ్యాక్సిన్ ను 9 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ఇవ్వడం ద్వారా కాన్సర్ వ్యాధి రాకుండా నిరోధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్ చిదుర, పిఆర్ వి వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

### బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-
జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తపస్ లో వుండే ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన వారని, వారు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో భోధన చేస్తారని, సెలవు పెట్టకుండా గైర్హాజరు కారని అన్నారు. తపస్ ఇచ్చిన మద్దతుతో తాను హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించానని అన్నారు. సూర్యాపేట జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జిల్లా నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని, ఉపాధ్యాయుల సమస్యల పై శాసనమండలిలో ప్రశ్నిస్తూ వారికి అండగా వుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించిందని, జాతీయ సగటు 15% గా వుందని, అందులో సగం మాత్రమే తెలంగాణ లో కేటాయించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఅర్ సి నివేదికను బయట పెట్టడం లేదని, డిఎలు పెంచడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇచ్చే పరిస్థితి లేకపోవడం వలన రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ గౌరవాన్ని పెంచారని, ఏదేశం వెళ్లినా ప్రదాన మంత్రి నరేంద్ర మోడీకి రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగైన స్థితిలో వుందని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిం చిందని అన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తపస్ ఆధ్వర్యంలో 317 జివొ కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశామని ఆయన అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విప్లవాత్మక మార్పులు రాబో తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, మురళీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవరకొండ పురపాలక ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన శివార్చన

### దేవరకొండ ఖిల్లా దుర్గంలో పేరణి నాట్యం ఒగ్గు కళాకారుల ప్రదర్శన

### వేదిక దేవరకొండ ఖిల్లా పార్క్

దేవరకొండ నీలగిరి వార్త
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం దేవరకొండ ఖిల్లా దుర్గం లో ఒగ్గు కళాకారుల ప్రదర్శన, పేరణి నాట్యం నిర్వహించనున్నట్లు దేవరకొండ పురపాలక కమిషనర్ వై సుదర్శన్ తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఎటువంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# పార్వతీ పరమేశ్వరులపై నేరుగా సూర్యకిరణాల



నీలగిరి వార్త గరిడేపల్లి :
గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం స్వామివారి విగ్రహాలపై సూర్యకిరణాలు తాకడం జరిగింది .ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శివరాత్రి ముందు రోజుల్లో లేదా శివరాత్రి రోజున సూర్యకిరణాలు గర్భగుడి లోని మూల విరాట్లను తాకుతాయని శివాలయ అర్చకులు కొంపెల్లి కృష్ణశాస్త్రి తెలిపారు. సూర్యభగ వానుడు గరిడేపల్లిలో కొలువైన శ్రీ పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల పై సూర్య కిరణాల రూపంలో స్వామివారి విగ్రహాన్ని తాకటం అద్భుత దృశ్యంగా భక్తులు చెబుతున్నారు.ఈ విశేషాన్ని పురస్క రించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

# వేసవిలో తాగునీటి ఏద్దడిని నివారించాలి



నీలగిరి వార్త గరిడేపల్లి.
వేసవిలో తాగునీటి ఏద్దడిని నివారించాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ .కె యాకుబ్ ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం మండల పరిధిలోని కితవారిగూడెం గూడెంలో గల సుందరి బిక్ష మయ్య భవన్లో మాజీ సర్పంచ్ ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడుతూ వేసవి కాలం వస్తుండటం తో ప్రభుత్వం తాగు నీటి విషయంలో తగిన జాగర్త లు తీసుకోవాలని సూచించారు అసలే స్థానిక ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటూ పడిందని ప్రత్యేక అధికారులు నామ మాత్రంగ వస్తూ తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారు అని అన్నారు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నీటి సరఫరా సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అధికారులు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేసారు కావున ప్రభుత్వం తక్షణమే తాగు నీటి ఏడ్డది నివారణకు చర్యలు తీసుకొని గ్రామాలని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో. తుమ్మల సైదయ్య హేమ గాని వెంకటేశ్వర్లు ఏనాల సోమయ్య మాజీ ఎంపీటీసీ జుట్టు కొండ కళమ్మ అర్జున్ దోసపాటి భిక్షం సుధాకర్ బొల్లేపల్లి శ్రీనివాస్ మీసాల మట్టయ్య అంబటి బిక్షం తదితరులు పాల్గొన్నారు..

# గోపాలపురం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా దేవాలయంలో అన్నప్రాసనలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్ర నామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

